REGD. NO. H 18

విడి ప్రతి 0-30 పై.

23-8-68 శుక్రవారం

రైసుమిల్లు
సామానులు
—తక్కువధరకు లభించును—
సాధు నారాయణరావు
అండ్ కో.,
సంతపేట :: నెల్లూరు.
ఫోన్: 417
బాల్ బేరింగులు— బెల్టులు,
కోతమిషన్‌బ్లేడు విక్రేతలు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 40 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 34

24-8-68 శనివారంనుండి
నెల్లూరు
శ్రీ లీలామహల్ లో
Genghiz Khan
చంగిస్ ఖాన్
ప్రపంచ విజేత-యుద్ధ చిత్రం
కలర్ - సినిమాస్కోప్

# నెల్లూరులో సోమశిల శంఖారావం!

## అనావృష్టితో డోలాందోళితమైన రైతాంగం ఐక్యనినాదం

### అర్జీలకాలం పోయింది; ఆందోళన కావాలె

-బెజవాడ రామచంద్రారెడ్డి

### కోర్టుకైనాపోయి హక్కు నిరూపించుకోవాలె

-రేబాల లక్ష్మీనరసారెడ్డి

### ఈ సమస్యపై రాజీనామాకైనా సిద్ధమే

-పెళ్లకూరు రామచంద్రారెడ్డి

శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డిగారి పిలుపుతో, శ్రీ తిక్కవరపు రామరెడ్డిగారి అధ్యక్షతన 21 తేది జి. వ. హాలులో జరిగిన సమావేశానికి నెల్లూరు రైతాంగం అంత అధికసంఖ్యలో రావడమే - డెల్టాతోసహా నెల్లూరుమండలం నేడు ఎదుర్కొంటున్న భయంకరపరిస్థితులకు ప్రత్యక్షనిదర్శనమని చెప్పుకోవడం అతిశయోక్తి కాదు. శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు తన ప్రసంగంలో అననేఅన్నారు- పిల్లో, చెరువుల్లో నీళ్ళుంటే ఒక్క రైతూ కనపడి

—కొరవ 6 వ పేజీలో

### సోమశిల ఢిల్లీ రాయబారం

ప్రదేశ్ కాంగ్రెస్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ జి. సి. కొండయ్య, పార్లమెంటు సభ్యుడు శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారలు కలసి ఢిల్లీలో ఇర్రిగేషనుమంత్రులు డాక్టరు కె. ఎల్. రావు, సిద్దేశ్వర ప్రసాద్‌గారలను కలసుకొని జిల్లాలో యీ సంవత్సరం ఏర్పడిన తీవ్ర క్షామపరిస్థితులను వివరించి, సోమశిలను పంచవర్షప్రణాళికలోచేర్చి నిర్మాణం సాగించవలసిందిగా విజ్ఞప్తిచేశారు. మైలవరం ప్రాజెక్టు నెల్లూరు రైతాంగం హక్కులకు ఏవిధంగా భంగకరమో వివరించారు. మైలవరం నిర్మించేట్లుంటే, సోమశిలతోబాటు నిర్మించవలసిందిగా కోరారు. శ్రీశైలం నీటిని కుందునదిద్వారా పెన్నలోకి దించవలసిందిగాకూడా కోరారు. కావలి కనుపూరుకాల్వల పని సత్వరం పూర్తిచేయవలసిందిగా విజ్ఞప్తిచేశారు.

HOTEL SWAPNA - AIR CONDITIONED - TRUNK ROAD - NELLORE

నెల్లూరు నగరమునకు నూతన శోభ

హోటల్ స్వప్న

(ఎయిర్ కండిషన్డు)

మాంసాహార భోజనశాల

ట్రంకురోడ్డు (జొన్నలగడ్డవారివీధి) నెల్లూరు

ఆగష్టు 25 తేదిన ప్రారంభం

నెల్లూరు మున్సిపల్ ఛేర్మన్
శ్రీ ఆనం వెంకటరెడ్డిగారు ప్రారంభోత్సవంచేస్తారు.

A NON - VEGETARIAN MEALS HOTEL IN ITS BEST TASTES

